# INTEGRATED THERMOPLASTICS LIMITED

SY.NO.375, MANOHARABAD (V), TOOPRAN (M), MEDAK DIST-502334 (TG) INDIA

CIN: L25209TG1994PLC016939

E-mail: itlhyd1@yahoo.com Web: www.integratedthermo.com

## ( STAND ALONE ) AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER/YEAR ENDED 31ST MARCH, 2026

Rs.in Lakhs

| Sl.No | Particulars | QUARTER ENDED | | YEAR ENDED | |
|---|---|---|---|---|---|
| | | 31.03.2026 (Audited) | 31.03.2025 (Audited) | 31.03.2026 (Audited) | 31.03.2025 (Audited) |
| 1 | Revenue from operations | 45.59 | 148.29 | 245.40 | 649.82 |
| 2 | Other income | 983.14 | 3.66 | 984.04 | 5.16 |
| 3 | **Total revenue (I+II)** | **1,028.73** | **151.95** | **1,229.44** | **654.98** |
| 4 | **Expenses** | | | | |
| | a) Cost of materials consumed | 9.06 | 209.49 | 204.77 | 563.55 |
| | b) Changes in inventories of finished goods and Work-in-Progress | 8.94 | -337.14 | 17.58 | 81.46 |
| | c) Emloyee benefit expense | 76.65 | 82.28 | 316.61 | 301.69 |
| | d) Finance Cost | 29.74 | -2.66 | 29.78 | 0.13 |
| | e) Depreciation/amortisation expense | 3.72 | 9.75 | 38.24 | 46.12 |
| | f) Other expenses | 18.47 | 163.25 | 114.53 | 253.95 |
| | **Total expenses (a to g)** | **146.58** | **124.97** | **721.51** | **1,246.90** |
| 5 | **Profit/ (loss) before exceptional items and tax (3-4)** | **882.15** | **26.98** | **507.93** | **(591.92)** |
| 6 | Exceptional items | | - | | - |
| 7 | **Profit/ (loss) before tax (5 - 6)** | 882.15 | 26.98 | 507.93 | (591.92) |
| 8 | **Tax expenses (7- 8)** | | | | |
| | Current tax | - | - | - | |
| | Deferred tax | 1.06 | -0.89 | 12.34 | 14.04 |
| IX | **Profit/ (loss) for the period (VII-VIII)** | **881.09** | **27.87** | **495.59** | **(605.96)** |
| X | **Other comprehensive income** | | | | |
| | Other comprehensive income not to be reclassified to Net gains/(losses) on FVTOCI equity securities (Net of tax | | - | | |
| XI | **Total comprehensive income for the period (X+XI)** | **881.09** | **27.87** | **495.59** | **(605.96)** |
| | **Earnings per equity share:** | | | | |
| | Basic | 14.01 | 0.44 | 7.88 | (9.64) |
| | Diluted | 14.01 | 0.44 | 7.88 | (9.64) |

**Note :**

1) The Company operates in a Single Sigment i.e., manufacturing and sale of PVC Pipes & Fittings

2) The above Results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at its meeting held on 25.05.2025

3) The figures of Quarter ended on 31.03.2026 are the balancing figures between un-audited figures in respect of full financial year and unaudited published year todate figures upto the 3rd quarter ended on 31.12.2025. which were subjected to limited riview

4) The Company has filed requisite disclousers with stock exchange in complience with Chapter-VII of operational Cercular No. SEBI/HO/DDHS/P/CIR/ 2021/613 Dated: 10.08.2021 issued by SEBI as amended, which deals with funds raising by larege corporates by issueing Debt Securities.

5 Figures of the Previous year / Periods have been Reclassifed / Regouped / Resated, whereever necessary

for Integrated Thermoplastics Limited

Place : Hyderabad

Date : 25.05.2025

S. Aravinda Rani

Director.

## INTEGRATED THERMOPLASTICS LIMITED

SY.NO.375, MANOHARABAD (V), TOOPRAN (M), MEDAK DIST-502334 (TG) INDIA
CIN: L25209TG1994PLC016939
E-mail: itlhyd1@yahoo.com Web: www.integratedthermo.com

Statement of cash flows for the Year ended March 31, 2026

| Particulars | | For the year ended March 31, 2026 | | For the year ended March 31, 2025 | |
|---|---|---|---|---|---|
| A | **Cash Flows From Operating Activities** | | | | |
| | **Profit Before Tax for the year** | | 507.93 | | (591.91) |
| | **Adjustments for:** | | | | |
| | Depreciation and Amortization Expense | 38.24 | | 46.12 | |
| | Finance Costs | 29.78 | | 0.13 | |
| | Interest Income | (984.03) | | (5.16) | |
| | Surplus from OTS | - | 1,052.06 | - | 41.09 |
| | **Operating Cash Flows Before Working Capital Changes** | | | | |
| | (Increase)/ Decrease in Trade Receivables Increase | 647.52 | | (323.12) | |
| | (Increase)/ Decrease in Inventories | 16.84 | | 92.08 | |
| | Increase/ (Decrease) in Trade Payables | 425.97 | | 553.83 | |
| | Increase/ (Decrease) in Other Current Liabilities | 0.47 | | (11.32) | |
| | (Increase)/ Decrease in Other Current Assets | (50.00) | 1,090.31 | (3.97) | 307.50 |
| | **Cash Flows From Operating Activities** | | 2,650.30 | | (243.32) |
| | Net Tax Paid | | - | | - |
| | **Net Cash Generated From Operating Activities (A)** | | 2,650.30 | | (243.32) |
| B. | **Cash Flows From Investing Activities** | | | | |
| | Acquisition of Property, Plant and Equipment | - | | - | - |
| | Surplus from OTS | - | | - | - |
| | Other Income | 984.04 | 984.04 | 5.16 | 5.16 |
| | **Net Cash Generated/ Used in Investing Activities (B)** | | 984.04 | | 5.16 |
| C. | **Cash Flows From Financing Activities** | | | | |
| | (Increase)/ Decrease in Loans and Advances | 0.62 | | 8.61 | |
| | (Increase)/ Decrease in Financial Assets | (0.67) | | 0.79 | |
| | Increase/ (Decrease) in Other Financial Liabilities | (429.55) | | 91.85 | |
| | (Increase)/ Decrease in Non Current Assets | - | | (13.17) | |
| | Increase/ (Decrease) in Financial Liabilities Borrowings | (979.04) | | (74.00) | |
| | Increase/ (Decrease) in Non Current Borrowings | (208.67) | | 225.53 | |
| | Finance Costs | (29.78) | | (0.13) | |
| | | | (1,647.09) | | 239.48 |
| | **Net Cash Generated From/ (Used in) Financing Activities(C)** | | (1,647.09) | | 239.48 |
| | **Net Increase/(Decrease) in Cash and Cash Equivalents (A + B + C)** | | 19.16 | | 1.32 |
| | **Cash and Cash Equivalents at the Beginning of the year** | | 3.51 | | 2.19 |
| | **Cash and Cash Equivalents at the End of the year** | | 22.67 | | 3.51 |
| | **Components of Cash and Cash Equivalents:** | | | | |
| | Balances with Banks in Current Account | | 20.65 | | 1.29 |
| | Cash on Hand | | 2.02 | | 2.22 |
| | **Total Cash and Cash Equivalent** | | 22.67 | | 3.51 |

For GRANDHY & CO.,
CHARTERED ACCOUNTANTS
FRN -001007S

SUDHEENDRA RAO S
PARTNER
M.NO.226611
UDIN: 26226611FWFTNS1927
Place : Hyderabad
Date: 25.05.2025

GRANDHY & CO. FRN-001007S HYDERABAD CHARTERED ACCOUNTANTS

For and on behalf of the Board of Directors
FOR INTEGRATED THRMOPLASTICS LIMITED

(A. SREENIVASULU REDDY)
Director
DIN:01788268

(V. ARVINDA RANI)
Director
DIN:01241976

INTEGRATED THERMOPLASTICS LIMITED HYDERABAD

# INTEGRATED THERMOPLASTICS LIMITED

SY.NO.375, MANOHARABAD (V), TOOPRAN (M), MEDAK DIST-502334 (TG) INDIA
CIN: L25209TG1994PLC016939
E-mail: itlhyd1@yahoo.com Web: www.integratedthermo.com

Statement of Assets and Liabilities as on 31.03.2026

| Particulars | As at 31.03.26 Audited | As at 31.03.25 Audited |
|---|---|---|
| EQUITY AND LIABILITIES | | |
| (1) Non-current Assets: | | |
| (a) Property, Plant & Machinary | 269.86 | 308.11 |
| (b) Investments | - | |
| (2) Deferred Tax Asset | 101.55 | 113.89 |
| (3) Other Non-Current Assets | 59.27 | 59.27 |
| (4) Current Assets | | |
| (a) Inventories | 18.70 | 35.55 |
| (b) Receivebles | 40.33 | 687.84 |
| (c) Cash and Cash Equallents | 22.67 | 3.51 |
| (d) Loans & Advances | 15.12 | 15.74 |
| (e) Other Current Assets | 28.23 | 27.06 |
| TOTAL ASSETS | 555.73 | 1,250.97 |
| *(1) Equity* | | |
| (a) Share Capital | 628.89 | 628.89 |
| (b) Other Equity | (5,999.64) | (6,495.23) |
| (2) Non-Current Liabilities | | |
| *(a)Barrowings* | 2,905.39 | 3,114.06 |
| (3) Current Liabilities | | |
| (a Barrowings | - | 979.05 |
| (b) Trade Payables | 2,685.44 | 2,259.46 |
| (c) Other Financial Liabilities | 250.00 | 679.55 |
| (d) Other Current L8iabilites | 4.88 | 4.42 |
| (e) Provisions | 80.77 | 80.77 |
| TOTAL ASSETS | 555.73 | 1,250.97 |

For GRANDHY & CO.,
CHARTERED ACCOUNTANTS
FRN -001007S

SUDHEENDRA RAO S
PARTNER
M.NO.226611
UDIN: 26226611FWFTNS1927
Place : Hyderabad
Date: 29.05.2025

GRANDHY & CO. FRN-001007S HYDERABAD CHARTERED ACCOUNTANTS

For and on behalf of the Board of Directors
FOR INTEGRATED THERMOPLASTICS LIMITED

(A. SREENIVASULU REDDY) Director DIN:01788268

(V. ARVINDA RANI) Director DIN:01241976

INTEGRATED THERMOPLASTICS LIMITED HYDERABAD

# పంటలకు మంటలు... వ్యర్థాలతో అనర్థాలు!

**• అగ్ని ప్రమాదాలకు తోడు ఆవహించిన నిర్లక్ష్యం**
**• కాల్చి పడేసిన బీడీలు.. అగ్గిపుల్లలతో అడవులు బుగ్గి పాలు • పంట వ్యర్థాల దహనంతో క్షీణిస్తున్న భూసారం • దెబ్బ తింటున్న పర్యావరణం**

**ఉమ్మడి ఆదిలాబాద్, ఆంధ్రప్రభబ్యూరో:** మునుపెన్నడూ లేని విధంగా భగభగ మండే ఉష్ణోగ్రతలకు తోడు పంట చేలల్లో రోజూ సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆరు గాలం కష్టించి పండించిన పంట కళ్ళముందే బుగ్గిపాలవుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అన్నదాత కన్నీటి పర్యంతమవుతున్నాడు. మరోవైపు పంట చేల పైనుండి వెళ్లే విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పంటలు కాలి బూడిదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని కనుగుట్టలో వదులైన విద్యుత్ తీగల కారణంగా షార్ట్ సర్క్యూట్ సంభవించి గంట వ్యవధిలోపే 85 ఎకరాల్లో వేసిన జొన్న, మొక్కజొన్న పంట చేనులోని పైపులు, విద్యుత్ మోటార్లు అగ్నికి ఆహుతయ్యాయి. మావల మండలం బట్టిసావర్గం, గుడిహత్నూర్ మండలం మన్నూరు, నిర్మల్ జిల్లా పెంబి, మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామ శివారులోనూ వరుసగా అగ్ని ప్రమాదాలు సంభవించి వందలాది ఎకరాల్లో వేసిన పంటలు బుగ్గిపాలయ్యాయి. ప్రమాదం జరిగిన చోట వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పంట నష్టంపై నివేదికలు పంపారు. కానీ పరిహారం అందించి ఆదుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. యాసంగిలో పంట చివరి దశలో పూర్తిగా ఎండిపోయి ఉంటుంది. దీనికి తోడు అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలులు అగ్నికి ఆజ్యం పోస్తూ వందలాది ఎకరాలు ఆహుతవుతున్నాయి. కొందరు రైతులు, కూలీలు సహజంగా కాల్చిపడేసిన బీడీ ముక్కలు, అగ్గిపుల్లలు లక్షలాది విలువైన పంటలను కాల్చివేస్తున్నాయి.



### వ్యర్థాలకు మంటలతో అనర్థాలు

యాసంగి పంట పూర్తయిన తర్వాత జొన్న, మొక్కజొన్న, వరి, పత్తి వంటి పంట వ్యర్థాలను పంట చేనులోనే కాల్చివేస్తున్నారు. ఈ మంటలు గాలికి వేగంగా వ్యాపిస్తూ పక్కనే ఉన్న చేనును కూడా దహించేస్తున్నాయి. డ్రిప్ ఇరిగేషన్కు వాడే పైపులు మోటార్లు కూడా కాలి బూడిదవుతున్నాయి. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని బోథ్, బజార్హత్నూర్, తలమడుగు, మామడ, సారంగాపూర్, బైంసా, గుడిహత్నూర్, తాండూర్, కౌటాల, పెంబి మండలాల్లో సుమారు 350 ఎకరాల్లో మామిడి జొన్న మొక్కజొన్న వరి పంటలు అగ్ని ప్రమాదానికి కాలిపోయాయి. అధిక ఉష్ణోగ్రతలు వేడిగాలుల కారణంగా మంటలు భారీగా వ్యాప్తి చెందుతూ పక్కనే ఉన్న అడవులను కూడా దహించి వేస్తున్నాయి. దీంతో విలువైన కలప కాలిపోవడమే కాక పర్యావరణానికి చేటు చేస్తోంది. భూసారం క్షీణించి పంట దిగుబడి కూడా తగ్గుతోంది.

### తొందరపాటు చర్యతోనే పంటలకు ముప్పు

తెలంగాణ ప్రాంతానికి సింహద్వారమైన ఆదిలాబాద్ జిల్లాలో క్రమంగా వాతావరణం వేడెక్కుతోంది. గతంలో 35 నుంచి 40 శాతం ఉన్న అటవీ విస్తీర్ణం ఇప్పుడు 23 శాతానికి కుదించుకుపోయింది. వేసవిలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలకు తోడు మానవ తప్పిదాల వల్ల కూడా అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. పంట చేనులో కాలిన వ్యర్థాల వల్ల సేంద్రియ కర్బనం అధిక మోతాదులో పెరుగుతోంది. కుళ్లిన వ్యర్థ పదార్థాలను దుక్కి దున్ని చదును చేస్తే సేంద్రియ ఎరువుల వాడకం పెరిగి రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది. మంటల వల్ల భూసారం క్షీణించి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఈ విషయాలతో పాటు అగ్ని ప్రమాదాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నాం.

**- శ్రీధర్ చౌహన్, వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త**

# సాంకేతిక శక్తిగా మారిన టీ-వర్క్స్

**• కేసీఆర్ ఆలోచనల్లో పుట్టిన గొప్ప వేదిక**
**• ఎక్స్ వేదికగా కేటీఆర్**



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** టీ-వర్క్స్ కేసీఆర్ ఆలోచనల్లో పుట్టి, యువత చేతుల్లో సాంకేతిక శక్తిగా మారిన గొప్ప వేదికని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు.

దిస్టార్టప్ మాటల ప్రోత్సాహం కాదు...ప్రపంచ స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని ఎక్స్ వేదికగా తెలిపారు. దేశం మొత్తం డ్రోన్లు, డిఫెన్స్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ గురించి మాట్లాడుతున్నప్పుడు తెలంగాణలో ఆ బీజం బీఆర్ఎస్ ప్రభుత్వం నాటిందని తెలిపారు. టీ-వర్క్స్ తెలంగాణ యువత కలలకు రెక్కలు తొడిగిన ప్రయోగశాలని పేర్కొన్నారు. మేక్ ఇన్ తెలంగాణ అనే ఆత్మవిశ్వాసానికి కేసీఆర్ ధైర్యం చెప్పారని తెలిపారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టిన దూరదృష్టి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు.

# కేంద్రానికి చిత్తశుద్ధి లేదు

**• చివరి గింజ వరకూ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది • 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**• రైతుల ఖాతాలో రూ. 9 వేల కోట్లు జమ • మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** తెలంగాణ రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మద్దతు ధర ప్రకటించడం తప్ప రైతులకు అవసరమైన సహకారం అందించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ, ధాన్యం దిగుబడితో పాటు కొనుగోలులో కూడా తెలంగాణ చరిత్ర సృష్టిస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటికే 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు 48 గంటల్లోనే నేరుగా వారి ఖాతాల్లో చెల్లిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకే పరిమితమైందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. బీజేపీ నేతలు వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా రాజకీయ విమర్శలకు దిగడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. తెలంగాణ రైతాంగానికి కేంద్రం సరైన సహకారం అందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం పడుతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివే

**• రాష్ట్ర ప్రభుత్వానిది మధ్యవర్తి పాత్ర**
**• కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్,ఆంధ్రప్రభ:** రైతులు కష్టించి పండించిన ప్రతి ధాన్యపు గింజను కేంద్రం డబ్బులతోనే కొనుగోలు చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండిసంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ భవనంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే అని స్పష్టం చేశారు. మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందని, అయినా ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంద న్నారు. ఇకనైనా భేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజను కొనుగోలు చేయండని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు.

### కేంద్ర బెటాలియన్ల ఏర్పాటుకు కృషి

**ఉమ్మడికరీంనగర్,ఆంధ్రప్రభబ్యూరో:** కేంద్ర పారామిలటరీ, సీఆర్పీఎఫ్ బెటాలియన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర పారామిలటరీ గ్రూప్ సెంటర్ ఏర్పాటుకు 14 ఎకరాలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ బెటాలియన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, ఆయా బెటాలియన్లలో పనిచేస్తున్న సౌత్ ఇండియన్స్ పోస్టింగులన్నీ నార్త్ ఈస్ట్ బెటాలియన్లకే పరిమితం అవుతున్నాయని, తద్వారా వారి కుటుంబాలకు దూరం అవుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ఇక్కడే బెటాలియన్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నానని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవన రెండో అంతస్తు నిర్మాణ పనులు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చి నిలుపుకున్నానని అన్నా రు. మొండి పట్టుదలతో కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీం నగర్‌ను చేర్పించానని, దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే కేంద్రం ఆమోదం తెలిపిందని, అందులో కరీంనగర్ ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. నిధుల్లేక గతంలో కరీంనగర్ కార్పొరేటర్లు పడ్డ కష్టాలు తనకు తెలుసని, ఈసారి పుష్కలంగా నిధులొస్తున్నాయని, గల్లా ఎగరేసి అభివృద్ధి పనులు చేసుకోవచ్చని అన్నారు. గతంలోనూ రూ.900 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని, అమృత్ 1, 2 ద్వారా రూ.277 కోట్లు ఖర్చు చేశామని, శివారు ప్రాంతాలను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని, కరీంనగర్ సిటీలో పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని, తన ఏడేళ్ల ఎంపీ పదవీ కాలంలో రూ.20 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చానని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ మేయర్ రవీందర్ సింగ్, కార్పోరేటర్లు పాల్గొన్నారు.



# పంట వ్యర్థాలు కాల్చితే భవిష్యత్తు బూడిదే

**• అవగాహన కల్పించని అధికారులపై కఠిన చర్యలు**
**• మంత్రి తుమ్మల హెచ్చరిక**

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతిని భవిష్యత్తులో రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. రాష్ట్రంలో రైతులు పంట అవశేషాలను కాల్చే విధానాన్ని పూర్తిగా మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో సచివాలయం నుంచి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థం పూర్తిగా నాశనమై, భూమి సహజ శక్తి తగ్గిపోతుందని, ఫలితంగా యూరియా, పురుగుమందులు సమర్థవంతంగా పనిచేయక దిగు బడులు గణనీయంగా పడిపోతాయని అన్నారు. వరికొయ్యలు, మొక్కజొన్న కొయ్యలు వంటి అవశేషాలను భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారం పెరి గి, ఎరువుల వినియోగం తగ్గి రైతుల వ్యయభారం కూడా తగ్గుతుందని వివరిం చారు. యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మంత్రి అసం తృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్ నుంచే ఖరీఫ్ అవసరాల కోసం విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ కేంద్రం నిర్దిష్ట ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు.

# ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే..!

**• రాష్ట్ర ప్రభుత్వానివి తప్పుడు లెక్కలు**
**• సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు..**
**• రైతుల గోస పట్టని ప్రభుత్వం**
**• ప్రతి గింజను కొనుగోలు చేసే వరకూ పోరాటం**
**• బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**ఉమ్మడివరంగల్‌బ్యూరో,యాదాద్రిప్రతినిధి,ఆంధ్రప్రభ:** రైతు గోస.. బీజేపీ భరోసా పేరుతో బీజేపీ నిర్వహించిన యాత్ర రెండో రోజుకు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లా వడపర్తి ఐకేపీ కేంద్రం, భువనగిరి మార్కెట్ యార్డు, ఆలేరు మార్కెట్ యార్డులతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ మార్కెట్ యార్డు, హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరిధి నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించారు. అక్కడ రైతులతో మాట్లాడారు. ఏ కొనుగోలు కేంద్రంలో చూసినా ధాన్యం రాసులు కనిపించడంతో బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు చూసి మండిపడ్డారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కొనుగోలు కేంద్రం వద్ద బీజేపీ బృందం వస్తుందని తెలిసి రెండు లారీలను తీసుకొచ్చి ధాన్యం తరలించడం, కొను గోలు ఊపందుకోవడంతో అక్కడ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఏ కొనుగోలు కేంద్రం వద్ద చూసినా ధాన్యం కుప్పలుగా కనిపిస్తున్నాయని, కొనుగోలు విషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలు తప్పు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టిం చుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో 80 శాతం పంట కొనుగోలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో కనీసం 30 శాతం కూడా ధాన్యం కొనుగోలు చేయలేదని తెలిపారు. రైతులు ధాన్యం రాశుల మీదే ప్రాణాలు వీడుస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.



### కాంటాలు కావడం లేదు

కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం కాంటాలు కావడంలేదని, కాంటాలైన ధాన్యం మిల్లులకు తరలించడం లేదంటూ రైతులు మహేశ్వర్‌రెడ్డికి ఏకరువు పెట్టుకున్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూర్ మండలం నీరుకుళ్ల-పెంచికలపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, కామారెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కూడిన బృందం సందర్శించింది.

ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాశులు కళ్లాల్లోనే ఉన్నాయని, కొనుగోలుకు తీసుకొచ్చిన ధాన్యం కాంటాలు కాక రైతులు ఇబ్బందులు పడుతుంటే హైదరాబాద్‌లో కూర్చొని 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యా యని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలుచెబుతున్నారని మండిపడ్డారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పెట్రోల్, డిజిల్ ధరలపై మాట్లాడిన పాపానికి ఒక ఆర్టీసీ డ్రైవర్‌ను సస్పెండ్ చేయడం ప్రజాస్వా మ్యమా? అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిస్తే నేడు రేవంత్‌రెడ్డి ప్రశ్నించివారిపై ఎదురుదాడికి దిగారంటూ ఆయన మండిపడ్డారు.

# విభేదాల కథనాలపై ఏఐసీసీ ఆరా!

**• అదేమీ లేదని చెప్పిన అగ్రనేతలు**
**• ఫోన్‌లో మాట్లాడుకున్న సీఎం, టీపీసీసీ చీఫ్**
**• పార్టీ పటిష్టత, నామినేటెడ్ పోస్టులపై చర్చ**

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ మధ్య విభేదాలు తలెత్తాయంటూ ఇటీవల వరుసగా వివిధ మీడియాల్లో వస్తున్న కథనాలపై ఏఐసీసీ ఆరా తీసినట్టు తెలిసింది. ఇద్దరు అగ్రనేతల మధ్య అంతరం పెరిగిందన్న ప్రచారంతో అధిష్టానం ఆందోళన చెందినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే కర్నాటక రాజకీయాలతో సతమతమవుతున్న అధిష్టానం తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఆందోళన చెంది వెంటనే రాష్ట్రంలో ఏం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో మాట్లాడినట్లు తెలిసింది. నిజంగా వారి మధ్య అంతర్గత విభేదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్టు తెలిసింది. కేసీ వేణుగోపాల్ ఆదేశంతో మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగి ఇద్దరు నేతలతో చర్చించినట్లు సమాచారం. ఈ పరిణామాలతో రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్ గౌడ్ మంగళవారం ఉదయం టెలిఫోన్‌లో మాట్లాడుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ పటిష్టత, మండల స్థాయిలో కమిటీల ఏర్పాటు, మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, నామినేటెడ్ పోస్టుల భర్తీ, టీపీసీసీ పూర్తి స్థాయి కమిటీల ఏర్పాటు, వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాలు తదితర అంశాలపై దాదాపు అరగంట పాటు ఇద్దరూ చర్చించారు. హైకమాండ్ జోక్యంతో ఇద్దరం కలిసి పనిచేస్తున్నామనే సంకేతాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఒక వార్తా సంస్థలో వచ్చిన కథనాలపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీలో అప్పుడప్పుడు అభిప్రాయ భేదాలు రావడం సహజమనీ, అంతమాత్రాన ఇద్దరికీ పడడం లేదని ప్రచారం చేయడం సరికాదని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. తమ మధ్య దూరం పెరగలేదని ఇరువురు నేతలు చెప్పడంతో అధిష్టానం ఊపిరి పీల్చుకుందని పార్టీ వర్గాల కథనం.

# బండి భగీరథ్‌కు పోలీస్ కస్టడీ

(మొదటిపేజీ తరువాయి)

కేసులో లోతైన విచారణ అవసరమని భావించి కస్టడీకి అనుమతి మంజూరు చేసి నట్లు సమాచారం. దీంతో భగీరథ్‌ను ప్రత్యేక భద్రత నడుమ పోలీసులు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించనున్నారు. దర్యాప్తులో భాగంగా బాధితురాలి వాంగ్మూలం, ఘటన సమయంలో ఉన్న వ్యక్తుల పాత్ర, మొబైల్ ఫోన్ డేటా, చాట్‌లు, కాల్ రికార్డులు, ఇతర డిజిటల్ ఆధారాలపై పోలీసులు సవివరంగా విచారణ చేపట్ట నున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో, పోలీస్ కస్టడీ విచారణతో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. బండి భగీరథ్ చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉండగా, కోర్టు ఉత్తర్వుల మేరకు కస్టడీ విచారణ జరగనుంది.


**Integrated Thermoplastics Limited**

**INGEGRATED THERMOPLASTICS LTD**
CIN: L25209TG1994PLC016939
Corp. Office : Plot No. 188, Phase-II, Kamalapuri Colony, Hyderabad - 500 073. T.S. INDIA

**Statement of Un-Audited Financial Results for the Quarter Ended 31st March, 2026**

(Rs. in Lakhs)

| Particulars | Quarter Ended 31.03.2026 (Un-Audited) | Quarter Ended 31.03.2025 (Un-Audited) | Year ended 31.03.2026 (Audited) | Year ended 31.03.2025 (Audited) |
|---|---|---|---|---|
| Total Income from Operations | 1028.73 | 151.95 | 1229.44 | 654.98 |
| Total Expenses | 146.58 | 124.97 | 721.51 | 1246.90 |
| Net Profit/(Loss) for the period (beforeTax, Exceptional and/or extra ordinary items) | 882.15 | 26.98 | 507.93 | (591.92) |
| Net Profit/(Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items) | 881.09 | 27.87 | 495.59 | (605.96) |
| Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | - | - | - | |
| Paid up Equity Share Capital (Face Value per share is Rs. 10 each) | 628.89 | 628.89 | 628.89 | 628.89 |
| Reserves (Excluding Revaluation Reserve) | | | | |
| Earnings Per Share (of Rs. 10/- each) | | | | |
| a. Before Extraordinary items - Basic & Diluted | 14.01 | 0.44 | 7.88 | (9.64) |
| b. After Extraordinary items - Basic & Diluted | 14.01 | 0.44 | 7.88 | (9.64) |

Notes:
1) The above results for the Fourth Quarter and Financial Year Ended 31st March 2026 have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on May 25,2026 and subjected to audit report by the auditors of the company.
2) The above is an extract of the detailed format of Quarterly and Yearly Financial results field with Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Other Disclosure Requirements) Regulations, 2015.
3) The full format of the Financial Results for the Fourth Quarter and Financial Year Ended 31st March 2026 are available on the stock Exchange website at www.bseindia.com and the company's website at www.integratedthermo.com.

Place: Hyderabad
Date: 26.05.2026
Ph: 040-2323 5200, Fax: 040-2355 5316
Email id: itlhyd1@yahoo.com
Website: www.integratedthermo.com

For Integrated Thermoplastics Limited
Sd/-
Vydana Venkata Rao
Chief Financial Officer


# పసుపు పండుగకు సర్వం సిద్ధం

**• నేడు, రేపు వర్చువల్‌గా మహానాడు • మహిళా శక్తి ప్రధాన థీమ్‌గా మహానాడు**
**• మొత్తం 20 తీర్మానాలు • 10 తీర్మానాలు ఏపీకి, నాలుగు తెలంగాణకు, ఒకటి అండమాన్‌కు**

**హైదరాబాద్,ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఏటా నిర్వహించే మహానాడు(పసుపు పండు)కు సర్వం సిద్ధమైంది. బుధ, గురువారాల్లో జరగనున్న ఈ పండుగ కార్యక్రమానికి పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నేతలు పరిమిత సంఖ్యలో హాజరుకానున్నారు. మహానాడుకు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది నాయకులు, కార్యకర్తలు వర్చువల్‌గా భాగస్వామ్యులవుతారు. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఈ దఫా హైబ్రీడ్ విధానంలో నిర్వహిస్తున్నారు. ఈసారి మహానాడు స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించడం కూడా ప్రత్యేకతగా మారింది. మహిళా సాధికారత, మహిళల ఆర్థిక భాగస్వామ్యం, సంక్షేమ పథకాల రాజకీయ ప్రభావం వంటి అంశాలను కేంద్రంగా పార్టీ ముందుకు సాగాలని చూస్తోంది. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సభలను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. తెలుగు ఆత్మ గౌరవం అనే నినాదంతో ఏర్పడిన పార్టీకి మహానాడు ఒక భావజాల ఉత్సవంలా నిలిచింది. ఈసారి మహానాడుకు ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. అధికారంలోకి తిరిగి వచ్చిన తర్వాత రెండో సారి జరుగుతున్న ఈ సమావేశాలపై రాష్ట్ర రాజకీయ వర్గాల దృష్టి నిలిచింది. ఎన్నికల హామీల అమలు, సంక్షేమం, అభివృద్ధి సమతుల్యత, ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగాలు, పెట్టుబడులు, రాజధాని అంశం, కేంద్రంతో సంబంధాలు వంటి అనేక అంశాలపై పార్టీ స్పష్టమైన సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### మహానాడు చరిత్ర

ఇది కేవలం తీర్మానాల సభగా పరిమితం కాలేదు. పార్టీ అంతర్గత చర్చలకు, నాయకత్వానికి ఫీడ్‌బ్యాక్ అందించే వేదికగా కూడా ఉపయోగపడుతుంది. ఒకప్పుడు వ్యవసాయం, బీసీ సంక్షేమం, మహిళా సాధికారత, ఐటీ అభివృద్ధి వంటి అంశాలపై మహానాడులో తీసుకున్న నిర్ణయాలు తర్వాత ప్రభుత్వ విధానాలుగా మారాయి. ముఖ్యంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వ కాలంలో మహానాడు టెక్నాలజీ, పరిపాలనా సంస్కరణలు, ఆర్థిక సంస్కరణల దిశగా పార్టీని మలిచిన వేదికగా నిలిచింది. మారుతున్న కాలంతో రాజకీయాల స్వరూపం కూడా మారింది. ఇప్పుడు కేవలం సంక్షేమ హామీలు లేదా అభివృద్ధి నినాదాలు సరిపోవు. ప్రజలు అమలు, పారదర్శకత, ఉద్యోగ అవకాశాలు, ధరల నియంత్రణ, విద్యా,వైద్య రంగాల్లో ఫలితాలను కోరుతున్నారు. ముఖ్యంగా యువత రాజకీయ పార్టీలను సోషల్ మీడియా ప్రచారంతో కాకుండా ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, జీవన ప్రమాణాల ఆధారంగా అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో మహానాడు తీర్మానాలు భవిష్యత్ పాలనకు రోడ్‌మ్యాప్‌లా ఉండాల్సిన అవసరం ఉంది. యువనేత నారా లోకేష్ పార్టీ భవిష్యత్ నాయకత్వంలో ఎలా ఎదుగుతారు? యువ నాయకత్వానికి ఎంత స్థానం ఇస్తారు? సీనియర్ నేతలకు గౌరవం ఎలా కొనసాగుతుంది? వంటి అంశాలు కూడా రాజకీయంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో జాప్యం లేదా ఆర్థిక పరిమితులు రాజకీయంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే ఈ మహానాడు కేవలం సంబరాల వేదిక కాకుండా పాలనపై ప్రజలకు నమ్మకం కల్పించే వేదికగా చేయాలన్నది చంద్రబాబు ఆకాంక్ష. జాతీయ రాజకీయాల కోణంలో కూడా మహానాడు ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్రంలో సంకీర్ణ రాజకీయాలు బలపడుతున్న సమయంలో ప్రాంతీయ పార్టీల పాత్ర మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాల్లో ఎలా వ్యవహరిస్తారు? రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఎంత ఒత్తిడి తీసుకొస్తారు? అనే అంశాలపై కూడా పార్టీ శ్రేణులు, ప్రజల్లో ఆసక్తి ఉంది. ఒకప్పుడు ఆత్మగౌరవ రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేదిక, ఇప్పుడు పరిపాలనా సామర్థ్యం మరియు భవిష్యత్ దిశను నిరూపించాల్సిన దశలో ఉంది.



### ఏపీకి 10 తీర్మానాలు.. తెలంగాణకు 4..

ఈసారి మహానాడు సంప్రదాయ సభల హడావుడికి భిన్నంగా పూర్తిగా వర్చువల్ రూపంలో నిర్వహిస్తున్నారు. మే 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు-2026ను డిజిటల్ వేదికగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించడం వెనుక ఖర్చు నియంత్రణ, సాంకేతిక వినియోగం, కేడర్‌ను ఒకే వేదికపై కలపడం వంటి లక్ష్యాలు ఉన్నాయని పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం కూడా నిర్వహించడం ద్వారా ''డిజిటల్ పార్టీ''గా తన ప్రత్యేకతను చూపించాలనే ప్రయత్నం కనిపిస్తోంది. చంద్రబాబు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మొత్తం 20 తీర్మానాలకు ఆమోదం లభించింది. వాటిలో 10 తీర్మానాలు ఆంధ్రప్రదేశ్‌కు, 4 తెలంగాణకు, ఒకటి అండమాన్ విభాగానికి, మరో నాలుగు ఉమ్మడి అంశాలకు సంబంధించినవిగా నిర్ణయించారు. అదనంగా ఒక ప్రధాన రాజకీయ తీర్మానం కూడా ఉండనుంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన తీర్మానాల్లో రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణం, పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన, రైతు సంక్షేమం, అమరావతి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, యువత నైపుణ్యాభివృద్ధి అంశాలు ఉండే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణకు సంబంధించి కేడర్‌ను చైతన్యపరచడం, ప్రాంతీయ స్థాయిలో పార్టీ ఉనికిని నిలబెట్టడం, బీసీ, యువత, మహిళలపై దృష్టి పెట్టడం వంటి వ్యూహాలతో ముందుకు వెళ్లాలని పార్టీ యోచిస్తున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో ప్రత్యక్ష రాజకీయ ప్రభావం తగ్గినా, పార్టీని పూర్తిగా కనుమరుగు కాకుండా నిలబెట్టాలన్న ప్రయత్నం ఈ తీర్మానాల వెనుక ఉందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మహానాడులో చివరిగా రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు.

# పంటలకు మంటలు... వ్యర్థాలతో అనర్థాలు!

- అగ్ని ప్రమాదాలకు తోడు ఆవహించిన నిర్లక్ష్యం
- కాల్చి పడేసిన బీడీలు.. అగ్గిపుల్లలతో అడవులు బుగ్గి పాలు
- పంట వ్యర్థాల దహనంతో క్షీణిస్తున్న భూసారం
- దెబ్బ తింటున్న పర్యావరణం

**ఉమ్మడి ఆదిలాబాద్, ఆంధ్రప్రభబ్యూరో:** మునుపెన్నడూ లేని విధంగా భగభగ మండే ఉష్ణోగ్రతలకు తోడు పంట చేలల్లో రోజూ సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆరు గాలం కష్టించి పండించిన పంట కళ్ళముందే బుగ్గిపాలవుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అన్నదాత కన్నీటి పర్యంతమవుతున్నాడు. మరోవైపు పంట చేల పైనుండి వెళ్లే విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పంటలు కాలి బూడిదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని కనుగుట్టలో వదులైన విద్యుత్ తీగల కారణంగా షార్ట్ సర్క్యూట్ సంభవించి గంట వ్యవధిలోపే 85 ఎకరాల్లో వేసిన జొన్న, మొక్కజొన్న పంట చేనులోని పైపులు, విద్యుత్ మోటార్లు అగ్నికి ఆహుతయ్యాయి. మావల మండలం బట్టిసావర్గం, గుడిహత్నూర్ మండలం మన్నూరు, నిర్మల్ జిల్లా పెంబి, మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామ శివారులోనూ వరుసగా అగ్ని ప్రమాదాలు సంభవించి వందలాది ఎకరాల్లో వేసిన పంటలు బుగ్గిపాలయ్యాయి. ప్రమాదం జరిగిన చోట వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పంట నష్టంపై నివేదికలు పంపారు. కానీ పరిహారం అందించి ఆదుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. యాసంగిలో పంట చివరి దశలో పూర్తిగా ఎండిపోయి ఉంటుంది. దీనికి తోడు అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలులు అగ్నికి ఆజ్యం పోస్తూ వందలాది ఎకరాలు ఆహుతవుతున్నాయి. కొందరు రైతులు, కూలీలు సహజంగా కాల్చిపడేసిన బీడీ ముక్కలు, అగ్గిపుల్లలు లక్షలాది విలువైన పంటలను కాల్చివేస్తున్నాయి.



### వ్యర్థాలకు మంటలతో అనర్థాలు

యాసంగి పంట పూర్తయిన తర్వాత జొన్న, మొక్కజొన్న, వరి, పత్తి వంటి పంట వ్యర్థాలను పంట చేనులోనే కాల్చి వేస్తున్నారు. ఈ మంటలు గాలికి వేగంగా వ్యాపిస్తూ పక్కనే ఉన్న చేనును కూడా దహించేస్తున్నాయి. డ్రిప్ ఇరిగేషన్కు వాడే పైపులు మోటార్లు కూడా కాలి బూడిదవుతున్నాయి. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని బోత్, బజార్హత్నూర్, తలమడుగు, మామడ, సారంగాపూర్, బైంసా, గుడిహత్నూర్, తాండూర్, కౌటాల, పెంబి మండలాల్లో సుమారు 350 ఎకరాల్లో మామిడి జొన్న మొక్కజొన్న వరి పంటలు అగ్ని ప్రమాదానికి కాలిపోయాయి. అధిక ఉష్ణోగ్రతలు వేడిగాలుల కారణంగా మంటలు భారీగా వ్యాప్తి చెందుతూ పక్కనే ఉన్న అడవులను కూడా దహించి వేస్తున్నాయి. దీంతో విలువైన కలప కాలిపోవడమే కాక పర్యావరణానికి చేటు చేస్తోంది. భూసారం క్షీణించి పంట దిగుబడి కూడా తగ్గుతోంది.

**తొందరపాటు చర్యతోనే పంటలకు ముప్పు**

తెలంగాణ ప్రాంతానికి సింహద్వారమైన ఆదిలాబాద్ జిల్లాలో క్రమంగా వాతావరణం వేడెక్కుతోంది. గతంలో 35 నుంచి 40 శాతం ఉన్న అటవీ విస్తీర్ణం ఇప్పుడు 23 శాతానికి కుదించుకుపోయింది. వేసవిలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలకు తోడు మానవ తప్పిదాల వల్ల కూడా అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. పంట చేనులో కాలిన వ్యర్థాల వల్ల సేంద్రియ కర్బనం అధిక మోతాదులో పెరుగుతోంది. కుళ్లిన వ్యర్థ పదార్థాలను దుక్కి దున్ని చదును చేస్తే సేంద్రియ ఎరువుల వాడకం పెరిగి రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది. మంటల వల్ల భూసారం క్షీణించి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఈ విషయాలతో పాటు అగ్ని ప్రమాదాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నాం.

**- శ్రీధర్ చౌహాన్, వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త**

---

# సాంకేతిక శక్తిగా మారిన టీ-వర్క్స్

- కేసీఆర్ ఆలోచనల్లో పుట్టిన గొప్ప వేదిక
- ఎక్స్ వేదికగా కేటీఆర్



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** టీ-వర్క్స్ కేసీఆర్ ఆలోచనల్లో పుట్టి, యువత చేతుల్లో సాంకేతికశక్తిగా మారిన గొప్ప వేదికని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు.

దిస్టార్టప్ మాటల ప్రోత్సాహం కాదు...ప్రపంచ స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని ఎక్స్ వేదికగా తెలిపారు. దేశం మొత్తం డ్రోన్లు, డిఫెన్స్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ గురించి మాట్లాడుతున్నప్పుడు తెలంగాణలో ఆ బీజం బీఆర్ఎస్ ప్రభుత్వం నాటిందని తెలిపారు. టీ-వర్క్స్ తెలంగాణ యువత కలలకు రెక్కలు తొడిగిన ప్రయోగశాలని పేర్కొన్నారు. మేక్ ఇన్ తెలంగాణ అనే ఆత్మవిశ్వాసానికి కేసీఆర్ ధైర్యం చెప్పారని తెలిపారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టిన దూరదృష్టి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు.

---

# కేంద్రానికి చిత్తశుద్ధి లేదు

- చివరి గింజ వరకూ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది
- 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- రైతుల ఖాతాలో రూ. 9 వేల కోట్లు జమ
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** తెలంగాణ రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మద్దతు ధర ప్రకటించడం తప్ప రైతులకు అవసరమైన సహకారం అందించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ, ధాన్యం దిగుబడితో పాటు కొనుగోలులో కూడా తెలంగాణ చరిత్ర సృష్టిస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటికే 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు 48 గంటల్లోనే నేరుగా వారి ఖాతాల్లో చెల్లిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకే పరిమితమైందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. బీజేపీ నేతలు వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా రాజకీయ విమర్శలకు దిగడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. తెలంగాణ రైతాంగానికి కేంద్రం సరైన సహకారం అందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం పడుతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

---

# ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివే

- రాష్ట్ర ప్రభుత్వానిది మధ్యవర్తి పాత్ర
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

**బండి సంజయ్**

**కరీంనగర్,ఆంధ్రప్రభ:** రైతులు కష్టించి పండించిన ప్రతి ధాన్యపు గింజను కేంద్రం డబ్బులతోనే కొనుగోలు చేస్తున్నామని కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి బండిసంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ భవనంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే అని స్పష్టం చేశారు. మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందని, అయినా ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంద న్నారు. ఇకనైనా భేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజను కొనుగోలు చేయండని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు.

### కేంద్ర బెటాలియన్ల ఏర్పాటుకు కృషి

**ఉమ్మడికరీంనగర్,ఆంధ్రప్రభబ్యూరో:** కేంద్ర పారామిలటరీ, సీఆర్పీఎఫ్ బెటాలియన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర పారామిలటరీ గ్రూప్ సెంటర్ ఏర్పాటుకు 14 ఎకరాలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ బెటాలియన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, ఆయా బెటాలియన్లలో పనిచేస్తున్న సౌత్ ఇండియన్స్ పోస్టింగులన్నీ నార్త్ ఈస్ట్ బెటాలియన్లకే పరిమితం అవుతున్నాయని, తద్వారా వారి కుటుంబాలకు దూరం అవుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ఇక్కడే బెటాలియన్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నానని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవన రెండో అంతస్తు నిర్మాణ పనులు ప్రారం భించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చి నిలుపుకున్నానని అన్నా రు. మొండి పట్టుదలతో కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీం నగర్‌ను చేర్పించానని, దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే కేంద్రం ఆమోదం తెలిపిందని,అందులో కరీంనగర్ ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. నిధుల్లేక గతంలో కరీంనగర్ కార్పొరేటర్లు పడ్డ కష్టాలు తనకు తెలుసని,ఈసారి పుష్కలంగా నిధులొస్తున్నాయని, గల్లా ఎగరేసి అభివృద్ధి పనులు చేసుకోవచ్చని అన్నారు.గతంలోనూ రూ.900 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని,అమృత్ 1, 2 ద్వారా రూ.277 కోట్లు ఖర్చు చేశామని,శివారు ప్రాంతాలను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని,కరీంనగర్ సిటీలో పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని,తన ఏడేళ్ల ఎంపీ పదవీ కాలంలో రూ.20 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చానని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ మేయర్ రవీందర్ సింగ్,కార్పొరేటర్లు పాల్గొన్నారు.



---



# పంట వ్యర్థాలు కాల్చితే భవిష్యత్తు బూడిదే

- అవగాహన కల్పించని అధికారులపై కఠిన చర్యలు
- మంత్రి తుమ్మల హెచ్చరిక

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతిని భవిష్యత్తులో రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. రాష్ట్రంలో రైతులు పంట అవశేషాలను కాల్చే విధానాన్ని పూర్తిగా మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో సచివాలయం నుంచి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థం పూర్తిగా నాశనమై, భూమి సహజ శక్తి తగ్గిపోతుందని, ఫలితంగా యూరియా, పురుగుమందులు సమర్థవంతంగా పనిచేయక దిగు బడులు గణనీయంగా పడిపోతాయని అన్నారు. వరికొయ్యలు, మొక్కజొన్న కొయ్యలు వంటి అవశేషాలను భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారం పెరి గి, ఎరువుల వినియోగం తగ్గి రైతుల వ్యయభారం కూడా తగ్గుతుందని వివరిం చారు. యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మంత్రి అసం తృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్ నుంచే ఖరీఫ్ అవసరాల కోసం విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ కేంద్రం నిర్దిష్ట ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు.

---

# ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే..!

- రాష్ట్ర ప్రభుత్వానివి తప్పుడు లెక్కలు
- సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు..
- రైతుల గోస పట్టని ప్రభుత్వం
- ప్రతి గింజను కొనుగోలు చేసే వరకూ పోరాటం
- బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**ఉమ్మడివరంగల్‌బ్యూరో,యాదాద్రిప్రతినిధి,ఆంధ్రప్రభ:** రైతు గోస.. బీజేపీ భరోసా పేరుతో బీజేపీ నిర్వహించిన యాత్ర రెండో రోజుకు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లా వడపర్తి ఐకేపీ కేంద్రం, భువనగిరి మార్కెట్ యార్డు, ఆలేరు మార్కెట్ యార్డులతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ మార్కెట్ యార్డు, హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరిధి నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించారు. అక్కడ రైతులతో మాట్లాడారు. ఏ కొనుగోలు కేంద్రంలో చూసినా ధాన్యం రాసులు కనిపించడంతో బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు చూసి మండిపడ్డారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కొనుగోలు కేంద్రం వద్ద బీజేపీ బృందం వస్తుందని తెలిసి రెండు లారీలను తీసుకొచ్చి ధాన్యం తరలించడం, కొను గోలు ఊపందుకోవడంతో అక్కడ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఏ కొనుగోలు కేంద్రం వద్ద చూసినా ధాన్యం కుప్పలుగా కనిపిస్తున్నాయని, కొనుగోలు విషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలు తప్పు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టిం చుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో 80 శాతం పంట కొనుగోలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో కనీసం 30 శాతం కూడా ధాన్యం కొనుగోలు చేయలేదని తెలిపారు. రైతులు ధాన్యం రాశుల మీదే ప్రాణాలు వీడుస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.



**కాంటాలు కావడం లేదు**

కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం కాంటాలు కావడంలేదని, కాంటాలైన ధాన్యం మిల్లులకు తరలించడం లేదంటూ రైతులు మహేశ్వర్‌రెడ్డికి ఏకరువు పెట్టుకున్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూర్ మండలం నీరుకుళ్ల-పెంచికలపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, కామారెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కూడిన బృందం సందర్శించింది.

ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాశులు కళ్లాల్లోనే ఉన్నాయని, కొనుగోలుకు తీసుకొచ్చిన ధాన్యం కాంటాలు కాక రైతులు ఇబ్బందులు పడుతుంటే హైదరాబాద్‌లో కూర్చొని 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యా యని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలుచెబుతున్నారని మండిపడ్డారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగ తులు ఉండవన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలపై మాట్లాడిన పాపానికి ఒక ఆర్టీసీ డ్రైవర్‌ను సస్పెండ్ చేయడం ప్రజాస్వా మ్యమా? అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిస్తే నేడు రేవంత్‌రెడ్డి ప్రశ్నించివారిపై ఎదురుదాడికి దిగారంటూ ఆయన మండిపడ్డారు.

---

# విభేదాల కథనాలపై ఏఐసీసీ ఆరా!

- అదేమీ లేదని చెప్పిన అగ్రనేతలు
- ఫోన్‌లో మాట్లాడుకున్న సీఎం, టీపీసీసీ చీఫ్
- పార్టీ పటిష్టత, నామినేటెడ్ పోస్టులపై చర్చ

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ మధ్య విభేదాలు తలెత్తాయంటూ ఇటీవల వరుసగా వివిధ మీడియాల్లో వస్తున్న కథనాలపై ఏఐసీసీ ఆరా తీసినట్టు తెలిసింది. ఇద్దరు అగ్రనేతల మధ్య అంతరం పెరిగిందన్న ప్రచారంతో అధిష్టానం ఆందోళన చెందినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే కర్నాటక రాజకీయాలతో సతమతమవుతున్న అధిష్టానం తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఆందోళన చెంది వెంటనే రాష్ట్రంలో ఏం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో మాట్లాడినట్లు తెలిసింది. నిజంగా వారి మధ్య అంతర్గత విభేదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్టు తెలిసింది. కేసీ వేణుగోపాల్ ఆదేశంతో మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగి ఇద్దరు నేతలతో చర్చించినట్లు సమాచారం. ఈ పరిణామాలతో రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్ గౌడ్ మంగళవారం ఉదయం టెలిఫోన్‌లో మాట్లాడుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ పటిష్టత, మండల స్థాయిలో కమిటీల ఏర్పాటు, మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, నామినేటెడ్ పోస్టుల భర్తీ, టీపీసీసీ పూర్తి స్థాయి కమిటీల ఏర్పాటు, వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాలు తదితర అంశాలపై దాదాపు అరగంట పాటు ఇద్దరూ చర్చించారు. హైకమాండ్ జోక్యంతో ఇద్దరం కలిసి పనిచేస్తున్నామనే సంకేతాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఒక వార్తా సంస్థలో వచ్చిన కథనాలపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీలో అప్పుడప్పుడు అభిప్రాయ భేదాలు రావడం సహజమనీ, అంతమాత్రాన ఇద్దరికీ పడడం లేదని ప్రచారం చేయడం సరికాదని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. తమ మధ్య దూరం పెరగలేదని ఇరువురు నేతలు చెప్పడంతో అధిష్టానం ఊపిరి పీల్చుకుందని పార్టీ వర్గాల కథనం.

---

# బండి భగీరథ్‌కు పోలీస్ కస్టడీ

(మొదటిపేజీ తరువాయి)

కేసులో లోతైన విచారణ అవసరమని భావించి కస్టడీకి అనుమతి మంజూరు చేసి నట్లు సమాచారం. దీంతో భగీరథ్‌ను ప్రత్యేక భద్రత నడుమ పోలీసులు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించనున్నారు. దర్యాప్తులో భాగంగా బాధితురాలి వాంగ్మూలం, ఘటన సమయంలో ఉన్న వ్యక్తుల పాత్ర, మొబైల్ ఫోన్ డేటా, చాట్‌లు, కాల్ రికార్డులు, ఇతర డిజిటల్ ఆధారాలపై పోలీసులు సవివరంగా విచారణ చేపట్ట నున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో, పోలీస్ కస్టడీ విచారణతో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. బండి భగీరథ్ చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉండగా, కోర్టు ఉత్తర్వుల మేరకు కస్టడీ విచారణ జరగనుంది.

---


Integrated Thermoplastics Limited

**INGEGRATED THERMOPLASTICS LTD**

CIN: L25209TG1994PLC016939

Corp. Office : Plot No. 188, Phase-II, Kamalapuri Colony, Hyderabad - 500 073. T.S. INDIA

**Statement of Un-Audited Financial Results for the Quarter Ended 31st March, 2026**

(Rs. in Lakhs)

| Particulars | Quarter Ended | | Year ended | |
|---|---|---|---|---|
| | 31.03.2026 (Un-Audited) | 31.03.2025 (Un-Audited) | 31.03.2026 (Audited) | 31.03.2025 (Audited) |
| Total Income from Operations | 1028.73 | 151.95 | 1229.44 | 654.98 |
| Total Expenses | 146.58 | 124.97 | 721.51 | 1246.90 |
| Net Profit/(Loss) for the period (beforeTax, Exceptional and/or extra ordinary items) | 882.15 | 26.98 | 507.93 | (591.92) |
| Net Profit/(Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items) | 881.09 | 27.87 | 495.59 | (605.96) |
| Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | - | - | - | |
| Paid up Equity Share Capital (Face Value per share is Rs. 10 each) | 628.89 | 628.89 | 628.89 | 628.89 |
| Reserves (Excluding Revaluation Reserve) | | | | |
| Earnings Per Share (of Rs. 10/- each) | | | | |
| a. Before Extraordinary items - Basic & Diluted | 14.01 | 0.44 | 7.88 | (9.64) |
| b. After Extraordinary items - Basic & Diluted | 14.01 | 0.44 | 7.88 | (9.64) |

Notes:
1) The above results for the Fourth Quarter and Financial Year Ended 31st March 2026 have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on May 25,2026 and subjected to audit report by the auditors of the company.
2) The above is an extract of the detailed format of Quarterly and Yearly Financial results field with Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Other Disclosure Requirements) Regulations, 2015.
3) The full format of the Financial Results for the Fourth Quarter and Financial Year Ended 31st March 2026 are available on the stock Exchange website at www.bseindia.com and the company's website at www.integratedthermo.com.

Place: Hyderabad
Date: 26.05.2026
Ph: 040-2323 5200, Fax: 040-2355 5316
Email id: itlhyd1@yahoo.com
Website: www.integratedthermo.com

For Integrated Thermoplastics Limited
Sd/-
Vydana Venkata Rao
Chief Financial Officer


---

# పసుపు పండుగకు సర్వం సిద్ధం

- నేడు, రేపు వర్చువల్‌గా మహానాడు
- మహిళా శక్తి ప్రధాన థీమ్‌గా మహానాడు
- మొత్తం 20 తీర్మానాలు
- 10 తీర్మానాలు ఏపీకి, నాలుగు తెలంగాణకు, ఒకటి అండమాన్‌కు

**హైదరాబాద్,ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఏటా నిర్వహించే మహానాడు(పసుపు పండు) కు సర్వం సిద్ధమైంది. బుధ, గురువారాల్లో జరగనున్న ఈ పండుగ కార్యక్రమానికి పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నేతలు పరిమిత సంఖ్యలో హాజరుకానున్నారు. మహానాడుకు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది నాయకులు, కార్యకర్తలు వర్చువల్‌గా భాగస్వామ్యులవుతారు. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఈ దఫా హైబ్రీడ్ విధానంలో నిర్వహిస్తున్నారు. ఈసారి మహానాడుస్త్రీ శక్తిథీమ్‌తో నిర్వహించడం కూడా ప్రత్యేకతగా మారింది. మహిళా సాధికారత, మహిళల ఆర్థిక భాగస్వామ్యం, సంక్షేమ పథకాల రాజకీయ ప్రభావం వంటి అంశాలను కేంద్రంగా పార్టీ ముందుకు సాగాలని చూస్తోంది. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సభలను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. తెలుగు ఆత్మ గౌరవం అనే నినాదంతో ఏర్పడిన పార్టీకి మహానాడు ఒక భావజాల ఉత్సవంలా నిలిచింది. ఈసారి మహానాడుకు ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. అధికారంలోకి తిరిగి వచ్చిన తర్వాత రెండో సారి జరుగుతున్న ఈ సమావేశాలపై రాష్ట్ర రాజకీయ వర్గాల దృష్టి నిలిచింది. ఎన్నికల హామీల అమలు, సంక్షేమం,అభివృద్ధి సమతుల్యత, ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగాలు, పెట్టుబడులు, రాజధాని అంశం, కేంద్రంతో సంబంధాలు వంటి అనేక అంశాలపై పార్టీ స్పష్టమైన సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### మహానాడు చరిత్ర

ఇది కేవలం తీర్మానాల సభగా పరిమితం కాలేదు. పార్టీ అంతర్గత చర్చలకు, నాయకత్వానికి ఫీడ్‌బ్యాక్ అందించే వేదికగా కూడా ఉపయోగపడుతుంది. ఒకప్పుడు వ్యవసాయం, బీసీ సంక్షేమం, మహిళా సాధికారత, ఐటీ అభివృద్ధి వంటి అంశాలపై మహానాడులో తీసుకున్న నిర్ణయాలు తర్వాత ప్రభుత్వ విధానాలుగా మారాయి. ముఖ్యంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వ కాలంలో మహానాడు టెక్నాలజీ, పరిపాలనా సంస్కరణలు, ఆర్థిక సంస్కరణల దిశగా పార్టీని మలిచిన వేదికగా నిలిచింది. మారుతున్న కాలంతో రాజకీయాల స్వరూపం కూడా మారింది. ఇప్పుడు కేవలం సంక్షేమ హామీలు లేదా అభివృద్ధి నినాదాలు సరిపోవు. ప్రజలు అమలు, పారదర్శకత, ఉద్యోగ అవకాశాలు, ధరల నియంత్రణ, విద్యా,వైద్య రంగాల్లో ఫలితాలను కోరుతున్నారు. ముఖ్యంగా యువత రాజకీయ పార్టీలను సోషల్ మీడియా ప్రచారంతో కాకుండా ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, జీవన ప్రమాణాల ఆధారంగా అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో మహానాడు తీర్మానాలు భవిష్యత్ పాలనకు రోడ్‌మ్యాప్‌లా ఉండాల్సిన అవసరం ఉంది. యువనేత నారా లోకేష్ పార్టీ భవిష్యత్ నాయకత్వంలో ఎలా ఎదుగుతారు? యువ నాయకత్వానికి ఎంత స్థానం ఇస్తారు? సీనియర్ నేతలకు గౌరవం ఎలా కొనసాగుతుంది? వంటి అంశాలు కూడా రాజకీయంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో జాప్యం లేదా ఆర్థిక పరిమితులు రాజకీయంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే ఈ మహానాడు కేవలం సంబరాల వేదిక కాకుండా పాలనపై ప్రజలకు నమ్మకం కల్పించే వేదికగా చేయాలన్నది చంద్రబాబు ఆకాంక్ష. జాతీయ రాజకీయాల కోణంలో కూడా మహానాడు ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్రంలో సంకీర్ణ రాజకీయాలు బలపడుతున్న సమయంలో ప్రాంతీయ పార్టీల పాత్ర మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాల్లో ఎలా వ్యవహరిస్తారు? రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఎంత ఒత్తిడి తీసుకొస్తారు? అనే అంశాలపై కూడా పార్టీ శ్రేణులు, ప్రజల్లో ఆసక్తి ఉంది. ఒకప్పుడు ఆత్మగౌరవ రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేదిక, ఇప్పుడు పరిపాలనా సామర్థ్యం మరియు భవిష్యత్ దిశను నిరూపించాల్సిన దశలో ఉంది.



### ఏపీకి 10 తీర్మానాలు.. తెలంగాణకు 4..

ఈసారి మహానాడు సంప్రదాయ సభల హడావుడికి భిన్నంగా పూర్తిగా వర్చువల్ రూపంలో నిర్వహిస్తున్నారు. మే 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు-2026ను డిజిటల్ వేదికగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించడం వెనుక ఖర్చు నియంత్రణ, సాంకేతిక వినియోగం, కేడర్‌ను ఒకే వేదికపై కలపడం వంటి లక్ష్యాలు ఉన్నాయని పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం కూడా నిర్వహించడం ద్వారా "డిజిటల్ పార్టీ"గా తన ప్రత్యేకతను చూపించాలనే ప్రయత్నం కనిపిస్తోంది. చంద్రబాబు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మొత్తం 20 తీర్మానాలకు ఆమోదం లభించింది. వాటిలో 10 తీర్మానాలు ఆంధ్రప్రదేశ్‌కు, 4 తెలంగాణకు, ఒకటి అండమాన్ విభాగానికి, మరో నాలుగు ఉమ్మడి అంశాలకు సంబంధించినవిగా నిర్ణయించారు. అదనంగా ఒక ప్రధాన రాజకీయ తీర్మానం కూడా ఉండనుంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన తీర్మానాల్లో రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణం, పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన, రైతు సంక్షేమం, అమరావతి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, యువత నైపుణ్యాభివృద్ధి అంశాలు ఉండే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణకు సంబంధించి కేడర్‌ను చైతన్యపరచడం, ప్రాంతీయ స్థాయిలో పార్టీ ఉనికిని నిలబెట్టడం, బీసీ, యువత, మహిళలపై దృష్టి పెట్టడం వంటి వ్యూహాలతో ముందుకు వెళ్లాలని పార్టీ యోచిస్తున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో ప్రత్యక్ష రాజకీయ ప్రభావం తగ్గినా, పార్టీని పూర్తిగా కనుమరుగు కాకుండా నిలబెట్టాలన్న ప్రయత్నం ఈ తీర్మానాల వెనుక ఉందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మహానాడులో చివరిగా రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు.